POLITICAL NEWS 9 (PN9TV)
NVR tv
ప్రతి మాట జనం కోసం
NAMA BORADCASTING PVT. LTD.
APTEL/ RNI /2025/65981


# పొలిటికల్ పవర్

సమగ్ర జాతీయ తెలుగు దిన పత్రిక
Cell : 7780443591, www.politicalpower.in,
e-mail : politicalpower2021@gmail.com
Voice of A.P. & Telangana BHARAT TELUGU TV
సంపుటి : 4 సంచిక : 217 | మంగళవారం, 10-06-2025 | ఎడిటర్ : నామ వినోద్ | పేజీలు : 12 వెల : 2-00

## అమరావతికి క్వాంటమ్ వ్యాలీ కీలకం

**- సిలికాన్ వ్యాలీ తరహా గుర్తింపు.. 30న బెజవాడలో వర్క్‌షాపు: బాబు**

**- అధికారులకు చంద్రబాబు ఆదేశాలు**



**అమరావతి, జూన్ 9, పొలిటికల్ పవర్ న్యూస్:** అమరావతి క్వాంటమ్ వ్యాలీకి అమెరికాలోని సిలికాన్ వ్యాలీ అంత పేరు తీసుకురావాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. సోమవారం వెలగపూడి సచివాలయంలో క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్‌పై ఐటీ నిపుణులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ నెల 30న విజయవాడలో క్వాంటమ్ మిషన్‌పై వర్క్‌షాపును నిర్వహిస్తున్నట్టు చంద్రబాబు వెల్లడించారు. ముఖ్యమంత్రి అధ్యక్షన క్వాంటమ్ మిషన్ పనిచేస్తుందని చంద్రబాబుకు అధికారులు తెలిపారు. వారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్యాచరణను గురించి వివరించారు. క్వాంటమ్ ఇన్నొవేషన్ హబ్‌గా రాష్ట్రాన్ని నిలపడం, జాతీయ క్వాంటమ్ మిషన్‌లో భాగస్వామ్యం కావడం, నాలెడ్జ్ ఎకానమీని బలోపేతం చేయడం క్వాంటమ్ కంప్యూటింగ్ ముఖ్యోద్దేశమని అధికారులు వివరించారు. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్, క్వాంటమ్ సెన్సింగ్, మెట్రాలజీ, క్వాంటమ్ మెటీరియల్స్, డివైజ్‌లపై ప్రధానంగా దృష్టి పెడతున్నామని సీఎంకు అధికారులు వివరించారు. ఏపీ క్వాంటమ్ మిషన్ రెండు దశల్లో పనిచేస్తుందన్నారు. 2025-26 తొలి దశగానూ.. 2027-30 మలిదశగానూ చేపడతామన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్‌కు ఐబీఎం సారథ్యం వహిస్తుందని తెలిపారు.

## 11 ఏళ్ల మోదీ పాలన
# స్వర్ణయుగం: అమిత్‌షా

**న్యూఢిల్లీ, పొలిటికల్ పవర్ న్యూస్:** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్ల పాలనను స్వర్ణయుగంతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పోల్చారు. చెక్కుచెదరని సంకల్పం, అవిశ్రాంత కృషి, ప్రజాసేవ పట్ల అంకిత భావంతో కూడిన స్వర్ణయుగంగా మోదీ పాలనను పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం మూడోసారి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా అమిత్‌షా సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. ఈ పదకొండేళ్లలో ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోందని అమిత్‌షా అన్నారు. బలమైన నాయకత్వం, దృఢ సంకల్పం, ప్రజాసేవ చేయాలనే తపన ఉంటే సుపరిపాలన సాధ్యమేనని మోదీ ప్రభుత్వం నిరూపించిందని వివరించారు. 2014లో పరిస్థితిని ప్రస్తావిస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టినప్పుడు దేశంలో విధానపరమైన అచేతన స్థితి, నాయకత్వ కొరత, తారాస్థాయిలో అవినీతి ఉండేదని చెప్పారు. ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని, దిశానిర్దేశం లేని పాలన కొనసాగేదని అన్నారు. 'గరిష్ట పాలన-కనిష్ఠ ప్రభుత్వం' అనే సిద్ధాంతంతో గత 11 ఏళ్లుగా అభివృద్ధి వేగాన్ని పునర్నిర్వచించామని చెప్పుకొచ్చారు. రైతులు, మహిళలు, వెనుకబడిన తరగతులు, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి మోదీ విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. బుజ్జగింపు విధానాలకు బదులు సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్‌తో దేశాన్ని ముందుకు తీసుకెళ్లారని ప్రశంసించారు. జాతీయ భద్రత పరంగా సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ నక్సలిజం చివరి దశలో ఉందని, జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలో శాంతిని పునరుద్ధరించామని, ఇండియా ఇప్పుడు ఉగ్రవాదంపై అసాధారణ రీతిలో వ్యవహరిస్తోందని కొనియాడారు.



ఉగ్రవాదంపై ఉక్కుపిడికిలి బిగించిందని, అవసరమైతే శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లయినా ఉగ్రవాదులను మట్టుబెడుతుందని చెప్పారు. మోదీ 3.0 హయాంలో అభివృద్ధి, స్వయం సమృద్ధి దిశగా దేశం శీఘ్రగతిని పురోగమిస్తోందని, ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తెచ్చేందుకు ప్రతి రంగంలోనూ మేక్ ఇండియాను నంబర్ వన్ చేసే దిశగా ప్రయాణం కొనసాగుతోందని చెప్పారు.

## నాలుగేళ్ల తర్వాత జవాబు చెప్పాలి

**- చేసిన తప్పులకు బాధ్యత వహించాలి**

**- వైసీపీ అధ్యక్షుడు జగన్**



**అమరావతి, జూన్ 9, పొలిటికల్ పవర్ న్యూస్:** సీఎంగా చంద్రబాబు నాలుగేళ్ల తర్వాత తన అరాచక పాలనపై ప్రజలకు సమాధానం చెప్పాల్సి ఉంటుందని వైసీపీ అధ్యక్షుడు జగన్ హెచ్చరించారు. రాష్ట్రం అరాచకానికి కేరాఫ్‌గా మారిపోయిందని 'ఎక్స్'లో ఆరోపించారు. చేయని వ్యాఖ్యలకు 70 ఏళ్ల వృద్ధుడైన సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును అరెస్టు చేసి.. కక్షసాధింపు, విషసంస్కృతిని పతాక స్థాయికి తీసుకెళ్లారని ఆరోపించారు. డిబేట్ జరిగేటప్పుడు వక్తలు మాట్లాడే మాటలకు, యాంకర్‌కు ఏం సంబంధమని ప్రశ్నించారు. కొమ్మినేనిపై చంద్రబాబు కక్షకట్టడం ఇదే తొలిసారి కాదని.. 2014-19 మధ్య ఒక చానల్ నుంచి కొమ్మినేనిని ఉద్యోగం నుంచి తొలగింపజేశారని ఆరోపించారు. ఆయన అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు.

# శాఖలపై కసరత్తు

**- కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ**

**- కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై చర్చ**

**న్యూఢిల్లీ, జూన్ 9, పొలిటికల్ పవర్ న్యూస్:** తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపుపై హస్తినలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి దాదాపు గంటసేపు చర్చించారు. మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా వీరి చర్చ సాగినట్టు తెలిసింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరెవరి దగ్గర ఏయే శాఖలున్నాయి? రెండు, మూడు మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారెవరు? కొత్తగా మంత్రివర్గంలో చేరిన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కు ఏ శాఖలు కేటాయించాలి? అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. దీనికి సంబంధించిన జాబితాను కేసీ వేణుగోపాల్‌కు సీఎం రేవంత్ అందించినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలను కొత్తవారికి కేటాయించే అంశంపై సమాలోచన జరిగినట్టు తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. అందులో ప్రధానమైనవి.. విద్య, పురపాలకం, హోం, గనులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమం, వాణిజ్య పన్నులు, పశుసంవర్ధక శాఖ, న్యాయ, కార్మిక, క్రీడలు యువజన శాఖ. వీటిలో విద్యా శాఖను తనకు కేటాయించాలని గడ్డం వివేక్ కోరుతున్నట్టు తెలిసింది. ఇదే విషయాన్ని మల్లికార్జున ఖర్గేకు సైతం తెలియజేసినట్టు సమాచారం. అయితే, వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు.. మంత్రి



వర్గంలో స్థానం దక్కుతుందని ఆశించి నిరాశ చెందిన వారి ప్రభావమెంత? వారిని శాంతింపజేయడం ఎలా? అనే అంశాలపై కూడా కేసీ, రేవంత్ మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రివర్గంలో మరో ముగ్గురికి అవకాశం ఉన్న నేపథ్యంలో మిగిలిన వారికి ఈసారి చోటు కల్పిస్తామనే నమ్మకం కలిగించాలని రేవంత్ రెడ్డికి కేసీ సూచించినట్టు తెలిసింది. అలాగే.. ప్రస్తుతం కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారి వ్యవహారశైలి, పని తీరు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఒకరిద్దరి మంత్రుల శాఖల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నట్టు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.


## హైదరాబాద్ నగరానికి చెందిన
# యు ఫీడ్ థెం (ఎన్జీవో )సంస్థ ఆధ్వర్యంలో భారీ వైద్య శిబిరం







**పొలిటికల్ పవర్ & భారత్ టీవీ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ స్టేట్స్ బ్యూరో డాక్టర్ యం యస్ చిన్ని:** 09 సోమవారం 2025న భద్రాచలం నుండి సుమారు 60కిలోమీటర్ల లో గల పాలగూడెం (చత్తీష్ గడ్ రాష్ట్రముకు 3కిలోమీటర్ల దగ్గరలో) దట్టమైన అడవి ప్రాంతంలో ఎటు చూసినా 560 కిలోమీటర్ల దూరంలో ఎటువంటి వైద్య సౌకర్యాలు గాని ప్రభుత్వ పిహెచ్సిలు ఆరోగ్య కేంద్రాలు గాని లేని ప్రాంతంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది
**You Feed Them** (ఎన్జీవో )హైదరాబాద్ సహెూ,, శామ్యూల్ బృందం ఆధ్వర్యంలో సుమారు 600 మంది గిరిజనులకు ఉచితవైద్య శిబిరంలో రక్త పరీక్షలు చేసి వారికి మందులు కూడా ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు జనరల్ మెడిసిన్, కంటివైద్య నిపుణులు, సహెూ,, యం జోనా జాన్ స్టోన్, అరుణ జాన్ క్రిమిసన్ .రోజులీనా శ్వేత . స్థానిక పాస్టర్ సాల్మన్ రాజ్, పొలిటికల్ పవర్ & భారత్ టీవీ ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ స్టేట్స్ బ్యూరో డాక్టర్ యం యస్ చిన్ని, ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అండ్ ఎడిటర్స్ యూనియన్ ప్రెసిడెంట్ నామా వినోద్ కుమార్, భద్రాచలం పట్టణముకు చెందిన సీనియర్ జర్నలిస్టు యన్.జోసెఫ్. కే ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.





## దేశంలో 6 వేలు దాటిన కొవిడ్ కేసులు



**న్యూఢిల్లీ , జూన్ 8, పొలిటికల్ పవర్ న్యూస్:** దేశంలో కొవిడ్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదివారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా యాక్టివ్ కొవిడ్ కేసుల సంఖ్య 6వేల మార్కును దాటి 6,133కు చేరుకుంది. గత 48 గంటల్లోనే ఏకంగా 769 కొత్త కేసులు నమోదయ్యాయి. అలాగే గత 24 గంటల్లో 6 మరణాలు సంభవించాయి. దీంతో ఈ ఏడాది జనవరి నుంచి మరణాల సంఖ్య 65కు చేరుకుంది. ఇక దేశవ్యాప్తంగా చూస్తే కేరళలో కొవిడ్ ప్రభావం ఎక్కువగా ఉంది. కొవిడ్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. సంసిద్ధతను పరి?శీలించడానికి గాను మాక్ డ్రిల్స్ నిర్వహిస్తోంది.

# హైదరాబాద్ నగరానికి చెందిన యు ఫీడ్ థెం (ఎన్జీవో )సంస్థ ఆధ్వర్యంలో భారీ వైద్య శిబిరం













**పొలిటికల్ పవర్ & భారత్ టీవీ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ స్టేట్స్ బ్యూరో డాక్టర్ యం యస్ చిన్ని :** 10/09/2025న భద్రాచలం నుండి సుమారు 60కిలోమీటర్ల లో గల పాలగూడెం (చత్తీష్ గడ్ రాష్ట్రముకు 3కిలోమీటర్ల దగ్గరలో) దట్టమైన అడవి ప్రాంతంలో ఎటు చూసినా 60 కిలోమీటర్ల దూరంలో ఎటువంటి వైద్య సౌకర్యాలు గాని ప్రభుత్వ పిహెచ్సిలు ఆరోగ్య కేంద్రాలు గాని లేని ప్రాంతంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది **You Feed Them** (ఎన్జీవో )హైదరాబాద్ మహానగరానికి చెందిన సహెూ,, శామ్యూల్ బృందం ఆధ్వర్యంలో సుమారు 600 మంది గిరిజనులకు ఉచితవైద్య శిబిరం నిర్వహించినారు రక్త పరీక్షలు చేసి వారికి మందులు కూడా ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు జనరల్ మెడిసిన్, కంటివైద్య నిపుణులు, సహెూ,, యం జోనా జాన్ స్టోన్, అరుణ జాన్ క్రిమిసన్ .రోజులీనా శ్వేత . స్థానిక పాస్టర్ సాల్మన్ రాజ్, పొలిటికల్ పవర్ & భారత్ టీవీ ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ స్టేట్స్ బ్యూరో డాక్టర్ యం యస్ చిన్ని, ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అండ్ ఎడిటర్స్ యూనియన్ ప్రెసిడెంట్ నామా వినోద్ కుమార్, భద్రాచలం పట్టణముకు చెందిన సీనియర్ జర్నలిస్టు యన్.జోసెఫ్. కే ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ యూనియన్ ఎల్లప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటుంది - ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు.

**- నూతన వసతి గృహ సంక్షేమ అధికారులకు యూనియన్ సభ్యత్వం.**

**పొలిటికల్ పవర్& పిఎన్9 టీవీ ఖమ్మం జిల్లా బ్యూరో ఎన్ రమేష్ బాబు:**
ఇటీవల ఖమ్మం జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంక్షేమ శాఖలలో నూతనంగా ప్రభుత్వ ఉద్యోగులుగా నియమితులైన 27 మంది వసతి గృహ సంక్షేమ అధికారులకు టీఎన్జీవోస్ యూనియన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొనిదెన(బుల్లెట్) శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో యూనియన్ సభ్యత్వం ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతనంగా ప్రభుత్వ ఉద్యోగులుగా వచ్చిన మీ అందరికీ టీఎన్జీవోస్ యూనియన్ పక్షాన స్వాగతం తెలుపుతున్నాము. టీఎన్జీవోస్ యూనియన్ ప్రభుత్వ ఉద్యోగుల పక్షాన నిరంతరం పోరాడుతూ, సమస్యల పరిష్కారంలో ముందుంటుంది. నూతనంగా ఉద్యోగంలోకి వచ్చిన మీరు యూనియన్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనాలని, టీఎన్జీవోస్ యూనియన్ మీ అందరికీ ఎల్లవేళలా అండగా ఉంటుంది అని, వసతి గృహ సంక్షేమ అధికారులుగా పేద విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడంతో పాటు, విద్యాబుద్ధులు నేర్పటంలో మీరందరూ ముందుండాలని, మంచి ప్రభుత్వ ఉద్యోగులుగా పేరు తెచ్చుకోవాలని చెప్పారు. కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో మీకేమైనా సమస్యలు వస్తే, మీ ఫోరం అధ్యక్ష కార్యదర్శుల ద్వారా మా దృష్టికి తీసుకురండి, మా పరిధిలో ఉండే సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని చెప్పారు. అనంతరం టీఎన్జీవోస్ అధ్యక్ష కార్యదర్శులను హాస్టల్



వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, కోశాధికారి కే.తిరుపతిరావు, టీఎన్జీవోస్ ఈసీ మెంబర్ ఎన్.విజయ, జి.కరుణాకర్, బాలాజీ, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లక్ష్మణ్ కుమార్ ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

**(పొలిటికల్ పవర్ అండ్ పిఎన్9 టీవీ జగిత్యాల జిల్లా బ్యూరో):**
జగిత్యాలు జిల్లా కేంద్రానికి రాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు రాజీవ్ చౌరస్తా నుండి టౌన్ హాల్ వరకు మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ ,ఇందిరా గాంధీ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేస్తూ భారీ బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు.





## ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంపై అధికారులకు అవగాహన

### ఎంపీడీవో అధ్యక్షతన సమావేశం



**పొలిటికల్ పవర్ న్యూస్ అశ్వరావుపేట మండల రిపోర్టర్ షేక్ మునీర్ భాష జూన్ 11**
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం గురించి అశ్వారావుపేట మండలం లోని పంచాయతీ సెక్రటరీ లకు అవగాహనా కార్యక్రమం ఈరోజు 10:30 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ఎంపీడీఓ ఛాంబర్ లో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన హెూసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ మదన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నకు అశ్వారావుపేట మండలం లోని పంచాయతీ సెక్రటరీలు హాజరయ్యారు. త్వరిత గతిన ఇళ్ళు నిర్మాణం నకు మార్కింగ్ ఇవ్వడం, లబ్ధిదారులకు కావలసిన ఇసుక కు కూపన్ ఇవ్వడం త్వరిత గతిన ఇళ్ల నిర్మాణం పూర్తిగావించి తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న 5.00 లక్షలు వినియోగించు కోవాలని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ తెలియచేశారు.

## బాలికల భవితకు కిశోరీ వికాసం కార్యక్రమం



**పొలిటికల్ పవర్:** దాచేపల్లి మున్సిపల్ పరిధిలోని అంగన్వాడి సెంటర్ నందు కిశోరీ వికాసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా ఎ లం వ ం మాట్లాడుతూబాలికలే లక్ష్యంగా మోసాలు అధికమైయ్యాయి. ముఖ్యంగా ప్రేమ పేరుతో వంచన చేస్తున్నారు. గర్భిణీలను చేసి ఊడాయిస్తున్నారు. రాజీ పేరుతో బాల్య వివాహాలు జరిపిస్తున్నారు. ఇటీవల కాలంలో ఇలాంటి ఉ దాంతాలు అధికంగా వెలుగులోకి వస్తున్నాయి. బాలికలకు ఎదురయ్యే సమస్యలు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం కిషోరీ వికాసం పేరుతో కార్యక్రమాన్ని రూపొందించింది. విద్యా, నైపుణ్యం, ఎదుగుదల, పోటీ తత్వం, వ్యక్తిగత పరిశుభ్రత తదితర 12 అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమాలు అన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రామ, వార్డు సచివాలయాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడును.ఈ కార్యక్రమంలో డిసిపిఓ జయరాజు సూపర్వైజర్ శ్రీలక్ష్మి మహిళా పోలీస్అపర్ణమరియు పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడి కార్యకర్తలు ఏఎన్ఎంలు ఆశాలు ఆయాలుమహిళలు కిశోరీబాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యరపతినేని ఆశీస్సులతో ఘనంగా లాల జన్మదిన వేడుకలు



**పొలిటికల్ పవర్:** దాచేపల్లి నగర పంచాయతీలోని విజయ భాస్కర కళ్యాణ మండపం నందు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆశీస్సులతోముస్లిం మైనార్టీల ఆత్మీయ బంధువు యువ నాయకుడు అందరి అభిమాని షేక్ లాల జన్మదిన వేడుకలు రంగారంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న నాయకులు అందరూ హాజరయ్యారు తదుపరి షేక్ లాలను ముస్లింమైనార్టీల యూత్ వారు బైక్ మీద ర్యాలీతో ఇంటి దగ్గర నుండి తీసుకువస్తూ టపాసులు పేలుస్తూకళ్యాణ మండపం వద్దకు రావడం జరిగింది తదుపరి లాలజన్మదినం సందర్భంగా భారీ కేక్ కటింగ్ తో కూటమినాయకుల సమక్షంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది ప్రతి ఒక్కరూ కేక్ తినిపించుకుంటూ లాలకి జన్మదిన శు భాకాంక్షలు నాయకులు కార్యకర్తలు అభిమానులు ముస్లిం మైనార్టీ సోదరులు కూటమినాయకులు అందరూ తెలియజేశారుఅనంతరం ప్రేమ విందును అందరికి తయారు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వలిడి సి చైర్మన్ పగడాల భాస్కరరావు నర్రా పుల్లయ్య మండల కన్వీనర్ బద్రి తంగెళ్ల శ్రీనివాసరావు కొప్పుల గిరి మునగ నిమ్మయ బొమ్మిరెడ్డి నారాయణ పాముల కిశోర్ పున్నారావు శివతుల్లా హసన్ అహ్మద్ హాఫీజ్ రఫీ బిలాల్ టిఎన్ టి జానీ భాషఅల్లానబి



శీను అచ్చారావు కృష్ణ జానీ భాష లాలా వెంకట్రావు ప్రసాద్ రాజుబండ్ల ప్రభుదాసు ఫ్యూజన్ ముత్తయ్య సైదయ్యముస్లిం మైనార్టీ సోదరులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా లాల మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలకు హాజరైన కూటమి నాయకులకు అభిమానులకు కార్యకర్తలకు ముస్లిం మైనార్టీ సోదరులకునన్ను అందరూ అభిమానించి శుభాకాంక్షలు తెలియజేసినందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను మీ లాల అని తెలియజేశారు

## ఖమ్మం జిల్లాలో పేదల కడుపు కొడుతున్న
# రేషన్ బియ్యం మాఫియా

**ఖమ్మం, పొలిటికల్ పవర్ న్యూస్ :** ఖమ్మం జిల్లాలో పేదల కడుపు కొడుతున్న రేషన్ బియ్యం మాఫియా దీని వెనక చాలా పెద్ద తలకాయలు ఉన్నాయని సమాచారం. ప్రత్యేకంగా ఖమ్మం నగరం 3 టౌను జిల్లాలో పేద ప్రజల నివసించే ప్రాంతాలనే టార్గెట్గా చేసుకొని మూడు పువ్వులు ఆరు కాయలుగా తమ పని కానించుకుంటున్న రేషన్ బియ్యం మాఫియా పక్క రాష్ట్రం నుంచి పక్క దేశానికి తరలి వెళ్తున్న రేషన్ బియ్యం, పేదవాళ్లు కడుపునిండా అన్నం తినాలి పేదవాళ్లు ఆకలితో ఉండకూడదని ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యాన్ని కేజీ ?10 చొప్పున కొని వాటిని వారి సొంత మిల్లులో మళ్లీ ప్రాసెస్ చేసి అవే బియ్యాన్ని కింటా 5000 కి ఎక్స్పోర్ట్ చేస్తూ వందల కోట్ల రూపాయలు సంపాదిస్తున్న రేషన్ బియ్యం మాఫియా దీని వెనక రాజకీయ నాయకుల అండదండలు మరియు గతంలో చేసిన వారికి ఇక్కడ నుంచి రాష్ట్ర ప్రభుత్వంలోని సివిల్ సప్లై పెద్దలను కూడా మేనేజ్ చేస్తూ తమ పని కానిచ్చుకుంటున్నారు రేషన్ బియ్యం గోడౌన్స్ నుంచి రేషన్ డీలర్ దగ్గరికి చేరే మార్గమధ్యలోనే కొంతమంది డీలర్లు వాళ్ళకి అలెర్ట్ చేసిన బియ్యం లో నుంచి సగం బియ్యాన్ని దారిలోనే దారిమల్లిస్తున్నారు మళ్లీస్తూ రేషన్ బియ్యం కార్డు ఉండి ఎవరైతే వాడరో వాళ్లని టార్గెట్గా చేసుకొని వారి దగ్గర ఉన్న లిస్టులోని వారిని మార్క్ చేసుకొని వారికి డబ్బులు ఇస్తూ రాత్రికి రాత్రి ఒక లారీకి మినిమం 10 లక్షల లాభాన్ని అక్రమంగా అర్జిస్తున్నారు అలాగే శివారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన



ఖమ్మం జిల్లాకి ఆనుకొని ఉన్న జిల్లాలలో మాఫియా డాన్లు వీటిని రిసీవ్ చేసుకుని తమ లారీల్లో ఎక్కించుకొని ఆంధ్రాలో నుంచి కాకినాడ పోర్టుకి తరలిస్తున్నారు ఇది నిరంతరం 30 సంవత్సరాల నుంచి జరుగుతున్న అక్రమ దందా కొన్ని వందల కోట్లు సంపాదించిన వారు చాలామంది ఉన్నారు ఈ రాష్ట్రంలో పక్క రాష్ట్రంలో వీరి వెనక ఏ ప్రభుత్వం వచ్చినా ఆ ప్రభుత్వంలోని పెద్దలు వారికి అండదండలు అందిస్తున్నారు ఇది వారికి తెలియకుండా జరిగే పని కాదు కచ్చితంగా వారి మనుషులు వారికి సంబంధించిన వ్యక్తులు మాత్రమే చేసే పనులు ఇవన్నీ కొసమెరుపు ఏంటంటే రాష్ట్ర జిల్లా మండల తనిఖీ మరియు సివిల్ సప్లై అధికారులు కనుసనల్లోనే నెలవారి మామూళ్ల నియంత్రణలోనే ఇదంతా జరుగుతుందని ప్రజలు వాపోతున్నారు

# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం, వెల్టూరు గ్రామంలో బుధవారం రోజు రైతు వేదిక దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెల్టూరు గ్రామానికి చెందినటువంటి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 34 ఇండ్ల పట్టాల పంపిణీ చేశారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వెల్దూరు గ్రామంలో, కన్మనూరు, పెద్ద మునుగల్ చెడు, అడ్డాకుల మండలం, బలీదుపల్లి, చిన్నమునుగల్ చెడు గ్రామాలకు సంబంధించిన, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ఎమ్మెల్యే అందజేశారు. దశలవారీగా అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. 10 సంవత్సరాల నుండి పేదవారికి ఇండ్లు లేక, ప్రభుత్వ నుండి ఎలాంటి ఆధారం లేక, బీదవారు ఎలాంటి ఇండ్ల నిర్మాణాలు చేపట్టలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి, పేదలకు నీడనివ్వాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదలకు ఇండ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే టి.మేగారెడ్డి కి, లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ (మాజీ) సర్పంచ్ ఆర్. శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జి.ప్రేమ్ సాగర్, గ్రామ (మాజి) అధ్యక్షులు ఆర్.జగదీశ్వర్ రెడ్డి, పెద్దమందడి మండల ఇన్చార్జి ఎంపీడీవో మోహన్ రాజ్, ఏవో సైదులు, ఏఈఓ. వినోద్ కుమార్, గ్రామ సెక్రెటరీ డి.వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీలు. సి. వెంకటయ్య, రామచంద్రయ్య గౌడ్, ఉప్పరి రామచంద్రయ్య, కుర్వ బాల్ చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డిఎస్.



మహేష్, పట్నం సత్యన్నా, ఐ.ఆంజనేయులు, జి విక్రమార్క రెడ్డి, పి మల్లికార్జున్, జి. ఆంజనేయులు, డి.వెంకటేశ్వర్లు(డీకే), కావలి రాజు, వడ్డే శేఖర్, దిండు వివేక్ సాగర్, మిల్లర్ రాజు, చందు రెడ్డి, కుమ్మరి కొండన్న, వివిధ గ్రామాల తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో ప్రతిభ చూపిన విద్యార్థులు

**- బెల్ట్ సర్టిఫికెట్ అందించిన బివిఎం చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి,**

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
కొత్తకోట పట్టణంలోని భారతీ విద్యా మందిర్ హైస్కూల్ ఆవరణలో బుధవారం గాడ్స్ ఆన్ వారియర్స్ షోతో ఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో చీఫ్ ఎగ్జామినేర్ క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ సాధ్యంలో బ్లాక్ బెల్ట్ రీడింగ్ టెస్ట్ నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని సీనియర్ మాస్టర్ ఇంతియాజ్ విద్యార్థులు ఎగ్జామ్ ఇవ్వడం జరిగిందని, ఈ విద్యార్థులు




వివిధ విభాగాలలో చక్కటి ప్రతిభ కనబరిచి బెల్టు సర్టిఫికెట్ సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీ విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు బెల్టు సర్టిఫికెట్ అందించారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ... కరాటే అనేది చిన్న వయసు నుంచి నేర్చుకుంటే విద్యార్థులకు క్రమశిక్షణ మేధస్సు ఆరోగ్యంగా ఉంటారని, ఆ స్కూల్లో గత 25 సంవత్సరాల నుండి శిక్షణ ఇస్తున్నారని , భవిష్యత్తులో కూడా వారి సమస్త కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులు గండు వైష్విక్ తేజ్, ఎస్ నందన్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫౌండర్స్ ఎగ్జామినే జి హరీష్ యాదవ్, జాఫర్, సాదిక్, ఎస్.కె బాబా, అజ్మీర్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# నేటి నుండి పాఠశాలలు పునఃప్రారంభం

**- వేసవి సెలవులు ముగియడంతో రెండు నెలలుగా మూగబోయిన బడిగంటలు నేడు మోగనున్నాయి**



**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
ఇప్పటికే అన్ని పాఠశాలలకు ఎండాకాలం సెలవులు పూర్తయిపోయి తరగతులు మళ్లీ పునః ప్రారంభమవుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పాఠశాలలో అకాడమిక్ క్యాలెండర్ ను విడుదల చేసింది. మొత్తంగా 230 రోజులు పని దినాలు ఉంటాయని, తెలంగాణ విద్యాశాఖ తెలిపింది. 2025 ఏప్రిల్ 23న చివరి పని దినంగా అయ్యింది. ఈ నేపథ్యంలో మళ్లీ జూన్ 11 వరకు స్కూలుకు సెలవులు ఎండాకాలం సెలవులు ఇచ్చింది. మొత్తంగా నెల 15 రోజులు పాఠశాలకు సెలవులు వచ్చాయి. ఈ నేపథ్యంలో తదుపరి సంవత్సరం క్యాలెండర్ కూడా విడుదల చేశారు. సెలవుల తర్వాత పాఠశాలలకు మళ్లీ సర్దుకుపోవడం ఒక ప్రధాన ప్రక్రియ. ఈ పరివర్తన సులభంగా, నిరాటంకంగా జరగడానికి తల్లిదండ్రులు చేసే చిన్న చిన్న సన్నాహాలు చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన అలవాట్లను పునఃప్రారంభించడం, మానసికంగా సిద్ధపరచడం ప్రధానమైనవి. ఆచరణాత్మకంగా సిద్ధం చేయడం, సంపూర్ణ మద్దతు ఇవ్వాలి. ప్రేమను అందించడం ద్వారా పిల్లలకు తల్లిదండ్రులు విజయవంతమైన, ఆనందకరమైన ప్రారంభాన్ని సాధించేందుకు సహాయపడవచ్చు. ఓపిక, అవగాహన, సానుకూలతతో ఈ మార్పును స్వాగతించాలి. పిల్లల విజయం తల్లిదండ్రుల శ్రమకు విలువైన బహుమతి. విద్యార్థులు మళ్లీ పాఠశాలలకు సర్దుకుపోవడానికి కొద్ది సమయం పడుతుంది. కొన్ని రోజులు అస్తవ్యస్తంగా ఉండవచ్చు. అలసట ఎక్కువగా ఉండవచ్చు. ఓపికతో అవగాహనతోనే వ్యహరిస్తూ వారి కష్టాలను గుర్తించాలి. 2026 ఏప్రిల్? 23 వరకు బడులు కొనసాగుతాయని స్పష్టం చేసింది. మొత్తం 230 రోజులు పాఠశాల పనిదినాలుగా విద్యా శాఖ తెలిపింది. విద్యార్థులకు సకాలంలో సిలబస్ ?పూర్తి చేసేలా పాఠశాల ప్రారంభం నుంచే చర్యలు చేపట్టాలని విద్యాశాఖ ఆదేశించింది. పదో తరగతి విద్యార్థులకు 2026 జనవరి 10లోపు కంప్లీట్? చేయాలని పేర్కొంది. అప్పటి నుంచి ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్? వరకు రివిజన్? చేపట్టాలని సూచించింది. ఒకటి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు 2026 ఫిబ్రవరి 28లోగా సిలబస్? పూర్తి చేయాలని ఆదేశించింది. ప్రభుత్వ స్కూల్స్?లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వం 'బడిబాట' ప్రారంభించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించింది. ప్రభుత్వ స్కూల్స్? పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, విద్యార్థుల ప్రవేశం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తరగతులు జూన్? 12వ తేదీ నుంచి ప్రారంభమైతున్నప్పటికీ ముందస్తుగా విద్యార్థుల అడ్మిషన్లు పెంచేందుకు బడిబాటతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. మే లో కూడా ప్రతి శుక్రవారం బడిబాటను టీచర్లు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో గత నెలలో కూడా టీచర్? ట్రైనింగ్?తో పాటు బడిబాట నిర్వహిచారు. ప్రైవేట్? పాఠశాలలో మాదిరిగా ప్రభుత్వ పాఠశాల లలో



టీచర్లు పోటీగా ప్రచారం చేయాల్సిన పరిస్థితి వచ్చింది. గత పదేండ్ల క్రితం వరకు ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో అభిప్రాయం ఉండేది. కానీ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రైవేట్? కార్పొరేట్ పాఠశాలలపైనే విద్యార్థుల తల్లిదండ్రులు మక్కువ చూపిస్తున్నారు. దీంతో తల్లిదండ్రులకు ఆర్థిక భారం పెరిగిపోతుంది. ఈ విషయాలన్ని గమనించిన ప్రభుత్వం పాఠశాలలో నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని చెప్పకతప్పదు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యాప్రమాణాలు పెంపొందిస్తున్న విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీచర్లకు సూచన చేస్తున్నారు. అందులో భాగంగానే టీచర్లు కరపత్రాలు, బ్యానర్లతో ప్రభుత్వ పాఠశాలలో చదవడంతో కలిగే ప్రయోజనాలు వివరిస్తున్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఉచిత యూనిఫామ్స్?, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, ఉదయం, సాయంత్రం అల్పాహారం అందజేస్తారు. గతేడాదిలో విద్యార్థులు సాధించిన ఫలితాల ఆధారంగా ప్రచారం చేయనున్నారు. గ్రామ పంచాయతీ, అత్యధికంగా జనాలున్న ప్రాంతాల్లో స్వయం సహాయక బృందాల సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ లు, పిల్లల తల్లిదండ్రులు, అంగన్?వాడీల సహకారంతో బడిడాట కార్యక్రమం నిర్వహించేదుకు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు శ్రీకారం చూట్టారు.

# జహీరాబాద్ పట్టణ ఎస్సై ను కలిసిన నవనిర్మాణ ప్రజా సమితి నాయకులు



**(పొలిటికల్ పవర్ ) జహీరాబాద్, జూన్ 11:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ **(SI)** గా కె వినయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి మర్యాదపూర్వకంగా నవనిర్మాణ ప్రజా సమితి రాష్ట్ర నాయకులు శాలువా మరి పూలమాలతో సన్మానించారు ఈ సందర్భంగా నవనిర్మాణ ప్రజా సమితి ప్రధాన కార్యదర్శి సయ్యద్ జమీరుద్దీన్ మాట్లాడుతూ గతంలో కూడా జహీరాబాద్ రూలర్ ఎస్సై మరియు హదునూరులో కూడా విధులు నిర్వహించిన అనుభవం వినయ్ కుమార్ కి ఉంది అని అదేవిధంగా జహీరాబాద్ లో శాఖ పరంగా ఎన్నో అనుభవాలు వినయ్ కుమార్ కి ఉంది మరియు పట్టణ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించడం సంతోషకరమే అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నవనిర్మాణ ప్రజా సమితి, అడ్వైజర్ న్యాయవాది టి అనూష, నవ నిర్మాణ ప్రజా సమితి అధ్యక్షులు మహమ్మద్ అల్లావుద్దీన్, ఉపాధ్యక్షులు, మహమ్మద్ అహ్మద్, హెూతీ, బీ గ్రామ మాజీ ఎంపీటీసీ మహమ్మద్ వాజిద్ పటేల్ , న్యాయవాది ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు

# ఫీజులు మాకొద్దు- బడికి వస్తే చాలు

**- పలుస శంకర్ గౌడ్ ప్రధానోపాధ్యాయుడు**

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
బడిబాట కార్యక్రమంలో భాగంగా తేదీ 11-06-2025 నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాపర్ల ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్, మరియు ఉపాధ్యాయులు మియాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం




నిర్వహించడం జరిగింది. బడి ఈడు గల పిల్లలందరూ తప్పనిసరిగా ప్రభుత్వ బడిలోనే చదవాలని ప్రభుత్వ బడులలో స్టూడెంట్స్ కు ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది అన్నారు. ఉచిత విద్య, నాణ్యమైన విద్య, ఉచిత దుస్తులు రెండు జతలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాలు, వారంలో మూడుసార్లు గుడ్డుతో సన్న బియ్యంతో ఉచిత మధ్యాహ్నం భోజన పథకం, ప్యానెల్ డిజిటల్ క్లాసులు, ఉన్నత విద్యార్హతలు మరియు అనుభవం గల ఉపాధ్యాయులచే బోధన, విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రతినెల సమీక్ష సమావేశాలు, విద్యార్థులకు సైన్స్ ల్యాబ్ గ్రంథాలయ సౌకర్యం, మొదలగు మౌలిక వసతులను కల్పించడం జరుగుతున్నందున ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని తెలియజేయడం జరిగింది. అన్నీ వసతులతో అందుబట్లో ప్రభుత్వ పాఠశాల ఉండగా ప్రైవేట్ పాఠశాల ఎందుకు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మొహినోద్దీన్, వెంకటేశ్వర్లు, బాలమ్మ, ఈశ్వర్ రెడ్డి, ఇందిరమ్మ, రమేష్, ఆంజనేయులు , పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు స్వరాజ్యం బాబురెడ్డి , శివాని మరియు గ్రామస్తులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇళ్లు లేని నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరం కాలంలోనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

**- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి,**

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
ఇళ్లు లేని నిరుపేదలకు అధికారంలోకి వచ్చిన సంవత్సరం కాలంలోనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు.

బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి వనపర్తి శాసన సభ్యులు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి హాజరయ్యారు. వనపర్తి నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లకు గాను మొదటి దశలో 770 ఇళ్ళు మంజూరు చేయగా రెండవ దశలో 2730 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి బుధవారం మంజూరు పత్రాల పంపిణీ చేశారు. మొదటి, రెండవ దశలో మంజూరు చేసిన ఇళ్లను కలుపుకొని ఘనపూర్ మండలానికి 402, గోపాల్పేట 419, పెబ్బేరు 355, పెబ్బేరు మున్సిపాలిటీకి 143, పెద్దమందడి 376, రేవల్లి 205, ఎదుల 162, శ్రీరంగాపూర్ 266, వనపర్తి మండలానికి 453, వనపర్తి మున్సిపాలిటీకి 575, ముసాపేట 14, అడ్డకుల 60 వెరసి 3430 ఇళ్లను జిల్లా కలెక్టర్ ద్వారా ఆమోదం పొంది మంజూరు పత్రాలు జారీ చేయడం జరిగింది. మరో 70 లబ్ధిదారులను గుర్తించాల్సి ఉంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసన సభ్యులు మాట్లాడుతూ...
ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామం, పట్టణం లేదని చెప్పారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల చొప్పున 3500 ఇండ్లకు రూ.175 కోట్లు కేవలం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం వెచ్చిస్తున్నామని తెలిపారు. ఈ రోజు రూ.50 కోట్ల విలువగల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలు స్వీకరించిన లబ్ధిదారులు 45 రోజులలో ఇండ్ల నిర్మాణం మొదలు పెట్టాలని సూచించారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. గత పాలకులు మోసపూరితంగా తెచ్చిన ధరణి ని బంగాళాఖాతంలో పడేసి, రైతుల భూ సమస్యలను శాశ్వత పరిష్కారం కోసం భూ భారతి చట్టం అమలు పరుస్తూ, గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. వనపర్తి నియోజకవర్గంలో ఇండ్లు లేని నిరుపేదలందరికీ పారదర్శకంగా ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్, అధికారులను అభినందించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం భారత దేశ చరిత్రలో లేని విధంగా 26 లక్షల మంది రైతులకు 21 వేల కోట్లతో రుణమాఫీ, సన్నబియ్యం కు 500 రూపాయలు బోనస్, ఆడ బిడ్డలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 200 లోపు యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. హైదరాబాదులో జూబ్లీహిల్స్ లో బంజారాహిల్స్ లో వనపర్తిలో ఉన్న శ్రీమంతులు తింటున్న సన్న బియ్యం మూడు కోట్ల పది లక్షల మందికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. అనంతరం
జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ... పేదవాడి సొంత ఇంటికలసార్ధకమవుతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. వనపర్తి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజురుకు గాను ఎమ్మెల్యే మేఘా రెడ్డి చొరవతో అదనంగా 600 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. వనపర్తి మున్సిపాలిటీ, మండలంలో 1028 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు తీసుకున్న లబ్ధిదారులు వనపర్తి జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో నిర్మించిన మోడల్ ఇంటిని పరిశీలించాలని, 400-600 చదరపు అడుగుల విస్తీర్ణం లో ఇండ్ల నిర్మాణం చేసుకోవాలన్నారు.
లబ్ధిదారులు మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చూసేందుకు బస్సు సౌకర్యం కల్పించాలని గృహ నిర్మాణం శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు కేవలం రవాణా ఖర్చుతో ఉచితంగా ఇసుక పంపిణీ చేస్తుందన్నారు. నాలుగు దశలలో ఐదు లక్షల రూపాయలు లబ్దిదారుల ఖాతాలలో జామ చేయడం జరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ ప్రసాద్, హౌసింగ్ డి. ఈ విటోభా, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న బాధితునికి 2,50,000/- ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామానికి చెందిన ఉప్పరి ఆంజనేయులు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైనాడు. ఇట్టి విషయం పై, మెరుగైన వైద్య సదుపాయం కోసం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డికి విన్నవించగా, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే ? 2,50,000/- ఎల్ఓసి



మంజురు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పర ఆంజనేయులు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వెల్టూరు గ్రామ మాజీ సర్పంచ్ ఆర్.శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి.ప్రేమ్ సాగర్ కి, మాజీ ఎంపిటిసి సి. వెంకటయ్య కి, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఆర్.జగదీశ్వర్ రెడ్డి (బాబు రెడ్డి), కాంగ్రెస్ నాయకులు, దిండు వివేకానంద, వడ్డె శేఖర్, దిండు రవి, మిల్లర్ రాజు, సాకే కృష్ణయ్య, సాదిక్, మొదలగు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు ఉప్పరి రామచంద్రయ్య తెలిపారు.

# గంజాయి కేసులో ఇద్దరికీ జైలు శిక్షతో పాటు జరిమానా

**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,12:**
గంజాయి తరలిస్తూ పట్టుబడిన ఇద్దరికి 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.60 వేలు, రూ.50 జరిమాన విధిస్తూ ఆసిఫాబాద్ డిస్టిక్ సెషన్స్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ఎంవి రమేష్ తీర్పు వెల్లడించారు.
వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం... 2021 జూలై 14న,వాంకిడి పోలీస్ స్టేషన్ పరిధిలో అప్పటి ఎస్సై దీకొండ రమేష్ ,పోలీస్ సిబ్బందితో పోలీస్ కలసి ఖైరిట్ గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఒక కారులో గంజాయి కనిపించింది..కారు నడుపుతున్న వ్యక్తి ఎం.డీ.గులాబ్ ఖాన్ తండ్రి సలీం నివాసం:దనోరా , కేరిమెరి ), ఆయనతో పాటుమరో వ్యక్తి సూర్పం జింకు తండ్రి గన్ను గ్రామం: చిన్న మాలిని,కాగజ్నగర్ పట్టుబడ్డారు..కారులో ఉన్న గంజాయి ఎక్కడిదని వారిని విచారించగా ధనోరా గ్రామానికి చెందిన ఎం.డీ.గులాబ్ ఖాన్, సూర్పం జింకు వద్ద కలిసి 7 కేజీ గంజాయి దొరికినట్లుగా తెలిపారు. అప్పటి వాంకిది ఎ.ఎస్.ఐ ఓంపాల్ వారిపై కేసు నమోదు చేసి అప్పటి వాంకిడి సీఐ సుధాకర్ విచారణ జరిపారు.
ప్రస్తుత వాంకిడి సీఐ సత్యనారాయణ, వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ లు సాక్షులను కోర్టులో హాజరుపరచగా పి.పి జగన్ మోహన్ రావు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవి రమేష్ గారు విచారణ జరుపగా, నేరం చేసినట్లు రుజువు కావడంతో నిందితులైన
ఏ1. గులాబ్ ఖాన్ తండ్రి సలీం కు ( వయస్సు 34 దనోర, కేరిమెరి ) 10 సం. జైలు శిక్ష, రూ.60 వేలు జరిమానా.
ఏ2. సుర్పం జిన్కు తండ్రి గన్ను వయస్సు (43) 10 సం.జైలు శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి తీర్పు వెల్లడించినట్లు ఎస్ఐ తెలిపారు.గంజాయి కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పి.పి జగన్ మోహన్ రావు,ప్రస్తుత ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఏఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్,వాంకిడి సిఐ సత్యనారాయణ,ఎస్.ఐ ప్రశాంత్, కోర్ట్ ఆసిఫాబాద్ డివిజన్ లైజనింగ్ ఆఫీసర్ రామ్ సింగ్ మరియు కోర్టు సిబ్బందిని జిల్లా ఎస్పీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ ఐపీఎస్ అభినందించారు.

# జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలి

**- టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్**




**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,12.**
ఆసిఫాబాద్ : నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో నూటికి నూరు శాతం ఫీజు రాయితీని కల్పించాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం (టియుడబ్ల్యూజే -ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ కోరారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి తమ సంఘం పాటుపడుతుందని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పేద మధ్యతరగతి వర్గాల వారే ఎక్కువమంది జర్నలిస్టులు ఉన్నారని చెప్పారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో వారి పిల్లలకు ఫీజు రాయితీ కల్పించి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. అంతేకాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా అర్హులైన వారికి అందించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రైవేటు విద్యాసంస్థల్లో నూటికి నూరు శాతం ఫీజు రాయితీని జర్నలిస్టుల పిల్లలకు కల్పించాలని కోరారు. జర్నలిస్టు పిల్లలకు నూటికి నూరు శాతం రాయితీని అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్ , టియుడబ్ల్యూజే నాయకుడు నగరారే తారు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో నెరవేరిన సొంత ఇంటి కల

- ఒకేరోజు 1913 ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ
- ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం
- గత పదిఏళ్ళ పాలనలో దగాపడ్డ నిరుపేదలు
- ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో :**
ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణలోని నిరుపేద కుటుంబాలకు నేడు సొంత ఇంటి కల నెరవేరిందని ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి వారికి వెన్నుదన్నుగా ప్రభుత్వం నిలుస్తుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని అడ్డాకుల మండలంలోని కన్మనూర్, బలీద్ పల్లి, చిన్న మునగాల్చేడ్, పెద్ద మునగాల్చేడ్, గ్రామాలతో పాటు పెద్దమందడి మండల పరిధిలోని వెల్టూర్, చిలకటోని పల్లి గ్రామ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు, వనపర్తి మునిసిపాలిటీ, వనపర్తి మండలం, గోపాల్పేట మండలం, రేవల్లి మండలం, ఏదుల మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా మండలాలలో ఏర్పాటుచేసిన సమావేశాల్లో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఇల్లు లేని నిరుపేదలు దగాపడ్డారని డబల్ బెడ్రూంలు కట్టిస్తామని నీటిమీద రాతలాంటి మాయ మాటలు చెప్పి మోసపుచ్చారని ఎమ్మెల్యే విమర్శించారు. పదేళ్ల పాలనలో సంవత్సరానికి గ్రామానికి ఒక 5 ఇల్లు ఇచ్చుకుంటూ పోయిన నేటికీ గ్రామాలలో ఇంత మంది ఇల్లు లేని లబ్ధిదారులు ఉండేవారు కాదని ఆయన పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని ఇందుకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 173 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. బుధవారం ఒకేరోజు 1913 ఇండ్లకు గాను దాదాపు 96 కోట్ల 65 లక్షల రూపాయలు పిలువగల ఇందిరమ్మ ప్రొసీడింగ్స్ ను లబ్ధిదారులకు అందజేశామని ఎమ్మెల్యే చెప్పారు. అడ్డాకల్ మండలం నాలుగు గ్రామాలు, పెద్దమందడి మండలం రెండు గ్రామాలకు సంబంధించి 99 మంది వనపర్తి మున్సిపాలిటీకి సంబంధించి 575 మంది వనపర్తి మండలానికి సంబంధించి 453 మంది గోపాల్పేట మండలానికి సంబంధించి 419 మందికి రేవల్లి మండలానికి సంబంధించి 205 మందికి ఏదుల మండలానికి సంబంధించి 162 మందికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్క నిరుపేదకు లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ 5 లక్షల నుంచి 10 లక్షల వరకు పెంచామని మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించామని 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని రూ 500 కే గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేస్తున్నామని రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని సన్న వడ్లు పండించే రైతులకు బోనస్ రైతు భరోసా ఇస్తున్నామని రేషన్ కార్డులు లేని ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి శ్రీమంతులు తినే సన్నబియ్యం ని ప్రతి ఒక్కరికి అందజేస్తున్నామని ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన చేస్తుందని మండలానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మించి ఉన్నత విద్యను అందించేందుకు చర్యలు చేపట్టిందని కస్తూర్బా బాలికల విద్యాలయం లాగే బాలురకు సైతం మూడు కోట్ల 50 లక్షలతో అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాల ద్వారా నేడు గ్రామీణ స్థాయిలోని నిరుపేదలకు సైతం లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఇందిరమ్మ ఇండ్లు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తదితరాలకు పనులు చేసి పెడతామని ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే నేరుగా తనకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని ఎమ్మెల్యే ఎమ్మెల్యే ఆ గ్రామాల ప్రజలకు సూచించారు. రానున్న సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడే వ్యక్తులను గెలిపించాలని అప్పుడే అభివృద్ధి కుంటు పడకుండా జరుగుతుందని ఇతరులకు ఓటు వేస్తే వారు అభివృద్ధికి ఆటంకాలుగా మారుతారని వాళ్లు గెలిచిన మూడేళ్ల వరకు నేనే ఎమ్మెల్యేగా, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారని వారు గెలవడం ద్వారా ఒరిగేదేమీ లేదని ఎమ్మెల్యే అన్నారు. గ్రామాలలోని ప్రతి ఒక్కరూ సర్పంచ్లను ఎంపీటీసీలను జడ్పీటీసీలను ఎంపీపీ లను కాంగ్రెస్ పార్టీ వారిని గెలిపించుకునేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. గోపాల్పేట, రేవల్లి, ఏదుల గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా ముహూర్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఇందిరమ్మ లబ్ధిదారులు మహిళలు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సమస్యలపరిష్కారం కై ఉధృతపోరాటాలు చేద్దాం

**- టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ పిలుపు,**

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
ఉద్యోగ ఉపాధ్యాయులు లేదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉధృతంగా పోరాటాలు చేయాల్సిన అవసరముందని టి ఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ రవి ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య పిలుపునిచ్చారు. వనపర్తి పట్టణంలో బుధవారం ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానుద్దేశించి వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి కాలయాపన చేస్తుందని వారు ఆరోపించారు. అనేక సమస్యలు నేటికి పరిష్కారానికి నడుచుకోవడం లేదని విమర్శించారు. ఐదు డిఏలు, పిఆర్సి పెండింగ్లో ఉన్నాయని, దాదాపు పది వేలకోట్లబకాయిలు ఈ






కుబేరులో పేరుకు పోయాయని, సిపిఎస్ అంశం ప్రస్తావన లేకపోవడం శోచనీయమన్నారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బి. వెంకటేష్, కే జ్యోతి, కోశాధికారి టి తిమ్మప్ప, జిల్లా కమిటీ సభ్యులు బి అరుణ, జి మురళి, అయోధ్య రాముడు, అగ్రిప్ప, రియాజ్, చెన్నకేశవులు, పి శ్రీనువాసులు, బాలీశ్వర్, అనసూయ, డి రాము, మల్లేష్, ప్రవీణ్, కురుమన్న, చిన్న స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అలంపూర్ జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**పొలిటికల్ పవర్ న్యూస్ తెలంగాణ స్టేట్ బ్యూరో బాజ శేఖర్:**
జోగులాంబ గద్వాల జిల్లా 18 శక్తి పీఠాలలో అలంపూర్ జోగులాంబ అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి బుధవారం రోజు దర్శించుకున్నారు. అమ్మవారికి చిన్నారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ రామేయర్, ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్, జిల్లా కలెక్టర్ ఎం. సంతోష్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, దేవాలయ కమిటీ చైర్మెన్ నాగేశ్వర్ రెడ్డి మరియు దేవాలయం కమిటీ సభ్యులు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన సాటి హెూంగార్డుకు ఒకరోజు వేతనం నాలుగు లక్షల పదకొండు వేల రూపాయల ఆర్థిక సాయం

## అందజేసిన వైయస్సార్ కడప జిల్లా. హెూంగార్డులు

**పొలిటికల్ పవర్ పి ఎన్ నైన్ టీవీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్యూరో పసుపులేటి ఉమాశంకర్:**



వైయస్సార్ కడప జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ చేతుల మీదుగా అందజేత హూమ్ గార్డులను అభినందించిన వైయస్సార్ కడప జిల్లా జిల్లా ఎస్.పి
కడప జూన్ 11: ప్రొద్దుటూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఇటీవల పదవీ విరమణ పొందిన హెూమ్ గార్డు బి. శ్రీనివాసులు **(HG 81)** కు తోటి హెూమ్ గార్డులు అండగా నిలిచారు. జిల్లాలోని హెూమ్ గార్డులు అందరూ ఒక రోజు వేతనం రూ. 4,11,090 సాయం చేసారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం రూ. 4,11,090 చెక్కును జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ చేతుల మీదుగా అందచేశారు. సాటి హెూమ్ గార్డు కు సాయం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి న హెూమ్ గార్డ్స్ అందరినీ జిల్లా ఎస్.పి ప్రత్యేకంగా అభినందించారు. రిటరైన హెూమ్ గార్డు బి. శ్రీనివాసులు (హెచ్ జి 81) కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్.ఐ శ్రీశైల రెడ్డి పాల్గొన్నారు.

# ఖిరిడి గ్రామం ఎస్టి వాడకి సిసి రోడ్లు మంజూరు చేయాలి

**- డివైఎఫ్ఐ కెవిపిఎస్ టిఏజిఎస్ సంఘాలుగా**
**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రే గారికి వినతి**

**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,12:**
కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఖిరిడి గ్రామంలోని ఎస్టి వాడలో సిసి రోడ్లు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు,ఇది వర్షాకాలం కావున మట్టి రోడ్లు బురద మాయంతో నిండి ఉంటాయి దాని ద్వారా ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి,బురద ఉంచడానికి ప్రజలే ఇంటికి కొంత డబ్బులు సేకరించి చందాలు వేసుకొని మట్టి రోడ్డుపై సంవత్సరాలుగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను వేసుకుంటున్నారు,కావున ఎస్టివాడ ప్రజలకు సిసి రోడ్లను మంజూరు చేయాలని సుమారుగా 400 మీటర్లు సిసి రోడ్లు వెయ్యాలని డివైఎఫ్ఐ కెవిపిఎస్ టిఏజిఎస్ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రే కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది కలెక్టర్ స్పందిస్తూ సిసి రోడ్ల మంజూరుకై డి ఆర్ డి ఓ గారికి ప్రతిపాదన సిద్ధం చేయాలని రాశారు లిఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ టిఎజిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్ ఉన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో :**



వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం చిన్నమందడి గ్రామానికి చెందిన జెనిగే బాలచంద్రుడు బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి బాలచంద్రుడి మృతికి గల కారణాలను అధిగ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండల మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## "స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణమే ఆపాలి - సిపిఎం డిమాండ్."

**(పొలిటికల్ పవర్ కడప జిల్లా బ్యూరో ప్రతాపరెడ్డి):**



కడప మృత్యుంజయకుంట లో సిపిఎం నేతలు ప్రజలకు స్మార్ట్ మీటర్ల వ్యతిరేకంగా స్టిక్కర్లు పంచారు. నగర కార్యదర్శి రామమోహన్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు వ్యతిరేకంగా ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు అమలు చేస్తోందని విమర్శించారు. ట్రూ అప్ ఛార్జీలు, ఇంధన సర్దుబాటు ఛార్జీలను రద్దు చేయాలని, సెకి ఒప్పందాన్ని విరమించాలని, టైమ్ ఆఫ్ డే విధానాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దస్తగిరి రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, చంద్రారెడ్డి, కుమార్ స్వామి రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నూతన మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన కోరుట్ల అంబేద్కర్ సంఘాల నాయకులు

**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 11:**



రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వర్గ విస్తరణలో భాగంగా దర్మపురి ఎమ్మెల్యే,విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చెన్నూరు ఎమ్మెల్యే జి వివేక్ వెంకటస్వామి లను కేబినెట్ మంత్రులు గా నియామించడాన్ని స్వాగతిస్తు కోరుట్ల అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు మంత్రి వర్గంలో సముచిత స్థానం కల్పించిదని ఇక రాజ్యాంగం ప్రకారం అందవల్సిన ఫలాలు ముఖ్యంగా ఎస్సీ వర్గీకరణ ప్రకారం దళితులలోని అన్ని వర్గాలకు ఫలాలు అందేలా నూతన మంత్రులు కృషి చేయాలని కోరారు. అనంతరం జగిత్యాలకు రాష్ట్ర నూతన మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మొదటి సారి రావడంతో నిర్వహించనున్న సన్మాన సభకు బయలుదేరారు. సీనియర్ నాయకులు పసుల కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, రాష్ట్ర నాయకులు వుయ్యాల నర్సయ్య, బలిజ రాజరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంతం రాజం, మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడ్పుల నర్సయ్య, మాల మాదిగ కుల సంఘాల అధ్యక్షులు పొట్ట లక్ష్మణ్, శనిగారపు రాజేష్, నాయకులు వుయ్యాల శోభన్, పొట్ట దేవదాస్, చంద్రబాబు, ఎస్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ""ఆ తర్వాత"" పుస్తకావిష్కరణ సభలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**పొలిటికల్ పవర్ న్యూస్ తెలంగాణ స్టేట్ బ్యూరో బాజ శేఖర్:**



ప్రముఖ కవి కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి రచించిన "ఆ తరువాత" పుస్తకావిష్కరణ కెఎస్ రవికుమార్ ఛైర్మెన్ జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యములో రవీంద్రభారతి నందు జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి సామాజిక స్పృహ కలిగిన అనేక రచనలు చేశారని వారి కవిత్వాలు నేటి సమాజ మార్పులకు అనుగుణంగా ఉండి ఎంతో ప్రభావితంగా ఉంటాయని అన్నారు. ఆత్మీయ మిత్రుడు కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి నుండి మరెన్నో సామాజిక కవితలు రావాలని ఆశించారు. పుస్తకావిష్కరణ సభలో సినీనటులు తనికెళ్ళ భరణి, వల్లపురెడ్డి మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అలుగు వాగు ప్రాజెక్ట్ లో భూములు కోల్పోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఆధ్వర్యంలో పిఓకు వినతి పత్రం అందజేత

**పొలిటికల్ పవర్ అల్లూరి సీతారామరాజు జిల్లా జూన్,11:**




చింతూరు:అచ్యుతాపురం, కన్నాపురం,రంగాపురం కొత్తూరు చెరువులో నీట మునిగిన భూముల సమస్యని స్పందించి చింతూరు ఐటీడీఏ పీవో జాయింట్ సర్వే చేయిస్తామని అన్నారు.ఎటపాక మండలం అచ్యుతాపురం కొత్తూరు అలుగు వాగు ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ ఆధ్వర్యంలో ఐటీడీఏ చింతూరు వారిని కలిసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పిఓ కి ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా నాయకురాలు కే.కల్పన డివిజన్ నాయకులు సాయన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు కన్నాపురం కొత్తూరు అచ్యుతాపురం అలుగు వాగు ప్రాజెక్టును నిర్మించారని కానీ అప్పుడున్న ప్రభుత్వం ఆదివాసి గిరిజనులను పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఒక ఎకరానికి ఇప్పుడున్న 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూమి సారాంశాన్ని బట్టి 10 లక్షల నుండి 20 లక్షల వరకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాయం హరిబాబు,కారం సత్తిబాబు, బంగారమ్మ,లక్ష్మి,వి.రమణయ్య, లక్ష్మీదేవి,లలిత తదితరులు పాల్గొన్నారు

## చిన్నారులను ఆశీర్వదించిన సోయం

**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో జూన్,11:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామంలో కోర్స సత్యనారాయణ పుష్పలత దంపతుల కుమార్తె కుమారుడు భవ్య శ్రీ, చైతన్య లక్ష్మణ్ నూతన వస్త్రలంకరణ వేడుకలో అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు సోయం వీరభద్రం లక్ష్మి దంపతులు పాల్గొన్నారు.చిన్నారులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సాలమ్మ దంపతులు బుద్దుల కృష్ణ,సాయం సత్యనారాయణ,ఎలికే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

# ఉపాధ్యాయులు అంకిత భావంతో విద్యా బోధన చేయాలి

**- విద్యార్థుల భవితవ్యం ఉపాధ్యాయుల చేతుల్లో ఉంటుంది,**
**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,**





**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
విద్యార్థుల భవితవ్యం ఉపాధ్యాయుల చేతుల్లో ఉంటుందని, ఉపాధ్యాయులు అంకిత భావంతో పాఠాలు చెప్పి వారి భవితవ్యాన్ని ఉజ్వలం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం నుండి పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్న నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం ఐ.డి. ఓ.సి సమావేశ మందిరంలో మండల విద్యా అధికారులు, మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయులు, క్లస్టర్ హెడ్మాస్టర్లతో కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ విద్యార్థి అయిన మ్యాథమాటిక్ బాగా నేర్చుకుంటే మిగిలిన సబ్జెక్టుల్లో బాగా రాణించి విజయం సాధిస్తాడని, మ్యాథమెటిక్ సబ్జెక్టు ప్రాధాన్యతను వివరించారు. వనపర్తి జిల్లాలో గత సంవత్సరం 10 వ తరగతి ఉత్తీర్ణతలు రెండు శాతం మెరుగు పరుచుకొని 89 శాతం శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని కానీ రాష్ట్రవ్యాప్తంగా చూస్తే రెండు స్థానాలు పడిపోయి చివరి నుంచి నాలుగో స్థానంలో వనపర్తి జిల్లా నిలబడిందని తెలిపారు. అంటే ఇతర జిల్లాలు మనకంటే ఎక్కువ కష్టపడి ముందుకు పోతున్నాయి అనే విషయం స్పష్టమవుతుందన్నారు.

జిల్లాలో అత్యధికంగా మ్యాథమాటిక్ సబ్జెక్టులోనే ఫెయిల్ అయ్యారని గుర్తుచేసారు. అందుకే ఈసారి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ ప్రణాళిక ప్రకారం జూన్ 16న పదవ తరగతిలో ప్రవేశించి విద్యార్థులకు మ్యాథమెటిక్స్ లో ఒక పరీక్ష నిర్వహించడం జరుగుతుందని దాని ఆధారంగా మ్యాథమెటిక్స్ లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి జూన్ 23వ తేదీ నుంచి ఆగస్టు 25 వరకు 45 రోజులు ప్రతిరోజు సాయంత్రం ఒక గంట ప్రత్యేక తరగతులు నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. తిరిగి ఆగస్టు నెలలో మరోసారి మ్యాథమెటిక్స్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని దాని ఆధారంగా విద్యార్థుల పురోగతి తెలుస్తుందన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో విద్యకు చిరునామాగా వనపర్తి జిల్లా ఉండిందని, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలలు ఉన్నాయని కానీ ప్రస్తుతం విద్యాపరంగా వనపర్తి వెనుకబడిపోతుందని ఇందుకు ప్రధాన కారణం ఉపాధ్యాయులు అంకితభావంతో బోధించకపోవడమేనని అవేదన వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ముఖ్యంగా మ్యాథమెటిక్స్ లో ఐదు నుంచి 10 విద్యార్థుల కంటే ఎక్కువ మంది ఫెయిల్ కావడానికి వీలులేదని ఆదేశించారు. మంచి ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులను సన్మానం చేస్తామని, మ్యాథమెటిక్స్ లో ఎక్కువమంది ఫెయిల్ అయిన ఉపాధ్యాయుల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ గని, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎగ్జామ్స్ గణేష్, ఎంఈఓ లు మ్యాథమెటిక్స్ ఫోరం టీచర్లు, క్లస్టర్ హెడ్మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలి

**- మద్యం సేవించి ఆటోలు నడిపితే జైలు శిక్షలు జరిమానాలు తప్పవు,**
**- ఆటో డ్రైవర్లు విధిగా ఖాకి చొక్కా ధరించాలి,**
**- ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలి,**
**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్,**



**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
ప్రయాణికులను, విద్యార్థులను తీసుకెళ్లే ఆటో డ్రైవర్లు, ఆటోలను నడిపే సమయంలో తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్ ఎల్ వి, గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు ఆటో డ్రైవర్లకు వనపర్తి సీఐ, కృష్ణయ్య, ట్రాఫిక్ ఎస్సై, సురేందర్ వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల



గిరిధర్ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అప్పుడే ప్రమాదాల సంఖ్యను తగ్గించగలుగుతామని ప్రజలు, వాహనదారులకు ట్రాఫిక్ సిగ్నల్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆటోలో ప్రయాణించే ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ, రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. మద్యం సేవించి ఆటోలను నడపడం, నిర్లక్ష్యంగా రోడ్లపై ఇష్టానుసారంగా ఆటోలను నిలిపివేసి, ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. డ్రైవర్ సీటు వెనక భాగంలో డ్రైవర్ పేరు, ఫోన్ నెంబరును ప్రయాణికులకు కనిపించే విధంగా కచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పట్టణంలో కొన్ని రోజులుగా జరుగుతున్నా దొంగతనాల విషయంలో కూడా డ్రైవర్ల అప్రమత్తంగా అనుమానం ఉన్న వ్యక్తులపై కూడా ఏదైనా సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేసారు. ఆటోలను అతివేగంగా నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. తమ వెనుక కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని గుర్తుపెట్టుకుని ఆటోలు సురక్షితంగా నడుపుకోవాలన్నారు. లైసెన్స్‌లు, ఇన్సూరెన్స్ తప్పకుండా ఉండేలా తీసుకోవాలన్నారు. తాగి వాహనాలు నడపవద్దని. ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఆటోలను నడపాలని, ఆటో రిజిస్ట్రేషన్ నెంబర్ కనబడేలా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అప్పుడే ప్రమాదాల సంఖ్యను తగ్గించగలుగుతామని ప్రజలు, వాహనదారులకు ట్రాఫిక్ సిగ్నల్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై, సురేందర్, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# టియుసిఐ రాష్ట్ర ప్రథమ మహా సభలను జయప్రదం చేయండి

**- జూన్,21, 22 - 2025 తేదీలలో నిజామాబాదులో జరుగు, టియుసిఐ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి!**



**అశ్వారావు పేట పొలిటికల్ పవర్ న్యూస్( ఆర్సి కారం వెంకటేష్ )జూన్ 10 :** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియుసిఐ) పాల్వంచ ఏరియా కమిటీ సమావేశం ములకలపల్లిలో జరిగింది. కమిటీ అధ్యక్షుడు వేల్పుల రమేష్ అధ్యక్షుతన జరిగిన సమావేశంలో టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి నూపా భాస్కర్ మాట్లాడుతూ, 2025 జూన్ 21 22, తేదీలలో నిజామాబాదులో జరుగు, టియుసిఐ రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని, పాల్వంచ, ములకలపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట మండలాలలోని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ మహాసభలలో సంఘటిత, అసంఘటిత రంగ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను చర్చించి, భవిష్యత్ పోరాటాలు రూపొందించుకునేందుకు ఈ మహాసభలు జరుగుతున్నాయన్నారు. టియుసిఐ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలను నిర్వహించిందని, రాష్ట్రంలో టియుసిఐ అనేక రంగాలలో పనిచేస్తూ, రాజీలేని పోరాటాలను నిర్వహించిందన్నారు. అందుకు భవన నిర్మాణ రంగ కార్మికులు పోరాడి అనేక విజయాలు సాధించారని, మోటారు, ఆటో రంగ కార్మికుల పట్ల అధికారుల వేధింపులకు వ్యతిరేకంగా పోరాడి విజయాలు సాధించిందని, రైస్ మిల్, హమాలీ, గ్రామపంచాయతీ, మిషన్ భగీరథ, కస్తూర్బా గాంధీ(కేజిబివి) నాన్ టీచింగ్ కార్మికుల, మోడల్ స్కూల్స్ కార్మికుల వేతనాల పెంపుదలపై పోరాడి అనేక విజయాలు సాధించి, అసంఘటిత కార్మికుల సామాజిక భద్రత చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన పాలకులు ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమించిందని ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఉద్యమిస్తూ, ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామిక హక్కులను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్ర తొమ్మిదవ మహాసభ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) ప్రథమ మహాసభలను 2025 జూన్ 21, 22 తేదీలలో నిజామాబాద్ నగరంలో నిర్వహించే మహాసభలలో గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకొని పోరాటాలను తీవ్రతరం చేయడం కోసం జరిగే మహాసభలకు, పాల్వంచ, ములకలపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట మండలాలలోని కార్మికులు హాజరై జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టియుసిఐ పాల్వంచ ఏరియా కమిటీ కార్యదర్శి గోనెల రమేష్, కమిటీ సభ్యులు ఓరుగంటి శ్రీను, కేసరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.